- కర్ణాటక లోక్‌సభ బరిలో ముగ్గురు మాజీ సీఎంలు
- ఎన్నికల వేళ.. ప్రైవేట్ హెలికాప్టర్లకు భలే గిరాకీ
- సీఎంగా మళ్లీ తిరిగొస్తా: డీకే శివకుమార్
- 200 కోట్ల సంపదను వదిలి సన్యాసం!
- పేద విద్యార్థుల కోసం ఆన్‌లైన్‌లో విద్యా వేదిక

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



కేంద్ర, రాష్ట్రాల పోటీ..

## నేతన్నల లూటీ!

సంక్షేమ పథకాలన్నీ రద్దు చేసిన రెండు ప్రభుత్వాలు › 8

సోమవారం MONDAY 15.4.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 291 ‖ వెల (Price) రూ.6.50 | సప్తమి

సోమవారం, సూర్యోదయం: 6-00, సూర్యాస్తమయం: 6-32. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత ఋతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: సప్తమి పగలు 12-12 వరకు, తదుపరి అష్టమి. నక్షత్రం: పునర్వసు రాత్రి 3-05 వరకు. వర్జ్యం: పగలు 2-20 నుంచి సాయంత్రం 4-02 వరకు. రాహుకాలం: ఉదయం 7-33 నుంచి ఉదయం 9-07 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-40 నుంచి పగలు 1-30 వరకు, పునర్ దుర్ముహూర్తం పగలు 3-10 నుంచి సాయంత్రం 4-00 వరకు. అమృతకాలం: పగలు 3-15 నుంచి సాయంత్రం 4-54 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



## అలంకరణకూ నోచుకోని అంబేద్కర్!

తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా, హుస్సేన్‌సాగర్ తీరంలో కేసీఆర్ ప్రభుత్వం నెలకొల్పిన, అంబేద్కర్ భారీ విగ్రహమిది. దేశంలోనే అతిభారీ విగ్రహమైన ఈ మూర్తి వద్దకు, బాబా సాహెబ్ జయంతి సందర్భంగా వందలాది మంది వచ్చి నివాళులు అర్పించారు. నీలి రంగు జెండాలతో నినాదాలు చేస్తూ ఫొటోలు దిగారు. దేశవ్యాప్తంగా ప్రఖ్యాతిపొందిన ఈ విగ్రహానికి ప్రభుత్వం అంబేద్కర్ జయంతి సందర్భంగా కనీస అలంకరణ చేయకపోవడం విమర్శలకు తావిచ్చింది. ప్రభుత్వ ప్రముఖులు గానీ, పార్టీల నేతలు గానీ ఇటు కన్నెత్తి చూడకపోవడం, కనీసం పుష్పగుచ్ఛాలను సైతం సమర్పించకపోవడం పట్ల అంబేద్కర్ అభిమానుల నుంచి అభ్యంతరాలు, అసంతృప్తి వ్యక్తమయ్యాయి. 125 అడుగుల భారీ విగ్రహాన్ని నెలకొల్పిన తర్వాత వచ్చిన మొదటి జయంతి ఇది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన తొలి అంబేద్కర్ జయంతి కూడా ఇదే. ఈ సందర్భాలను గుర్తించి ప్రభుత్వం, అధికారులు ఒక కమిటీని ఏర్పాటు చేసి భారీ విగ్రహం వద్ద ఘనంగా ఉత్సవాలను నిర్వహించి, ప్రజల సందర్శనార్థం గేట్లను బార్లా తెరచి ఉంచితే బాగుండేదన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమయ్యాయి.



కాగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తదితరులు ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించారు.మరోవైపు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ నేతలు తెలంగాణభవన్‌లో బాబా సాహెబ్ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

- కేసీఆర్‌తో రాజయ్య భేటీ



ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్ లోక్‌సభ స్థానంలో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మారేపల్లి సుధీకర్‌కుమార్‌ను గెలిపించేందుకు స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ప్రచార బాధ్యతలను ఆయనకు కేసీఆర్ అప్పగించారు.

# తెల్వక కయ్యాల పడ్డం

### మోసపోయి గోసపడుతున్నం

మద్దతు ధర దేవుడెరుగు.. వడ్లే కొంటలేరు

బీఆర్‌ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్‌తో కురిక్యాల రైతు సాయిల్ల కనకయ్య ఆవేదన

*'కాంగ్రెసోళ్లు వచ్చి ఏదో ఉద్ధరిత్తరని నమ్మి కయ్యలవడ్డం.. వాళ్లకు ఓట్లు వేసి గోస పడుతున్నం.. కేంద్రానికి వడ్లు తెచ్చి వారం రోజులైతంది.. చెడగొట్టు వానలు పడెటట్టు ఉన్నయి.. సర్కారోళ్లు రూ.500 బోనస్ ఇచ్చుడేమో గానీ ఉన్న వడ్లను కొని మద్దతు ధర ఇత్తరో లేరో' అని కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల గ్రామ రైతు సాయిల్ల కనకయ్య ఆవేదన వ్యక్తం చేశారు.*



*జగిత్యాల జిల్లా గంగాధర మండలం, కురిక్యాలలో రోడ్డు పక్కన ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఆదివారం దిగాలుగా నిల్చున్న రైతు సాయిల్ల కనకయ్యతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్.. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ*

గంగాధర, ఏప్రిల్ 14: కాంగ్రెస్ పాలనపై రైతులు పెదవి విరుస్తున్నారు. అనేక హామీలిచ్చి గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ తమను ఆగం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లాలో ఓ రైతు ఆవేదన ప్రస్తుత సాగు సంక్షోభానికి అద్దం పట్టింది. బీఆర్‌ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్.. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమతో కలిసి ఆదివారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో ఓ శుభకార్యానికి వెళ్లి వస్తూ గంగాధర మండలం కురిక్యాల వద్ద రోడ్డు పక్కన ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఆగారు. కొనుగోలు కేంద్రంలో దిగాలుగా కూర్చున్న రైతులతో మాట్లాడారు. వారి ఇబ్బందులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి ధాన్యం తెచ్చి వారం › 10వ పేజీలో



పల్లపు బాలయ్య



మోటి మల్లయ్య

## మరో ఇద్దరు రైతుల ఆత్మహత్య

ఓవైపు ఎండిన పంటలు

మరోవైపు అప్పుల బాధలు › 10

ఉమ్మడి మెదక్‌లో బలవన్మరణాలు

## యాసంగి వడ్లకు చోటేది?

గత యాసంగి, వానకాలం ధాన్యం ఇంకా మిల్లుల్లోనే

80 లక్షల టన్నుల ధాన్యం ఇంకా మిల్లర్ల వద్దనే › 10

# కొత్తగొచ్చినోళ్లు మాదిగలను మరుస్తున్నరు



**తుమ్మితే ఊడిపోయే కాంగ్రెస్ సర్కార్ ఇది!**

**రాష్ట్రంలో ఎప్పుడు పడిపోతుందో తెలియదు**

**నడమంత్రపు సిరి వచ్చిందని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తరు**

**కడియం శ్రీహరి రిజర్వేషన్‌కు అనర్హుడు**

**కడియం కావ్య అసలు హిందువే కాదు**

**కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ ఫైర్**

మన్సూరాబాద్, ఏప్రిల్ 14: 'రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ తూతూమంత్రంగానే నడుస్తున్నది.. తుమ్మితే ఎప్పుడు ఊడిపోతుందో తెలియని పరిస్థితి.. నడమంత్రపు సిరి వచ్చింది కదా అని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారు' అని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 85 లక్షల మంది మాదిగలు ఉన్నారని, ఈ విషయాన్ని కొత్తగా అధికారంలోని వచ్చిన వారు విస్మరిస్తున్నారని › 2వ పేజీలో

**మాదిగలకు మరోసారి బురిడీ** › 2

## 25 వరకు ఎండలు తక్కువే

18 నుంచి 25 వరకు

మోస్తరు వానలు › 2

వాతావరణ కేంద్రం వెల్లడి


## ఎన్సీఈటీతో నాలుగేండ్ల బీఈడీ

**జూన్ 12న పరీక్ష నిర్వహణ** › 8

**30 వరకు దరఖాస్తుల స్వీకరణ**

## కెనడాలో భారతీయ విద్యార్థి హత్య

**కాల్చిచంపిన దుండగులు** › 12









ఇజ్రాయెల్‌పైకి దూసుకొస్తున్న ఇరాన్ డ్రోన్‌లు

# ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి

### వందల డ్రోన్లు, క్షిపణుల ప్రయోగం

**99 శాతం కూల్చివేశామన్న ఇజ్రాయెల్ సైన్యం**

**ఎదురుదాడి చేస్తే తీవ్రపరిణామాలు: ఇరాన్ హెచ్చరిక**

**మేమూ తగిన విధంగా స్పందిస్తాం: నెతన్యాహు**

**ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలపై భారత్ ఆందోళన**

**శాంతిమార్గంలో సమస్య పరిష్కారానికి పిలుపు** › 7

## జూన్‌లో స్థానిక ఎన్నికలు కష్టమే

**బీసీ రిజర్వేషన్లు తేల్చకుండా నిర్వహణ కుదరదు** › 3

# మాటల్లో వికసిత్.. చేతల్లో విభజిత్!

- బీజేపీ విధానమిదే.. మ్యానిఫెస్టో చెప్తున్నదదే
- ఏ వర్గానికీ మేలు చేయని ఎన్నికల ప్రణాళిక
- మహిళలు, యువకులు రైతులను విస్మరించింది
- మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ధ్వజం



*బీజేపీ గత మ్యానిఫెస్టోలో ఏడాదికి 2 కోట్ల చొప్పున ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించింది. పదేండ్లలో ఆ హామీ అమలు కాలేదు. ఈసారి అసలు ఉద్యోగాల ముచ్చటే మ్యానిఫెస్టోలో పెట్టలేదు.*

*-హరీశ్‌రావు*

హైదరాబాద్, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ): పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా బీజేపీ మ్యానిఫెస్టో ఉన్నదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆర్భాటపు ప్రకటనలు తప్ప బీజేపీ విడుదల చేసిన మ్యానిఫెస్టోలో ఏమీ లేదన్నారు. బీజేపీ మాటల్లో వికసిత్ భారత్ - చేతల్లో విభజిత్ భారత్ అని మరోసారి నిరూపించిందని ఆదివారం ఓ ప్రకటనలో ఆయన మండిపడ్డారు. దేశంలో ఏ వర్గానికి మేలు చేయని మ్యానిఫెస్టోను విడుదల చేసి మరోసారి ప్రజలను మోసం చేయటానికి అందమైన అబద్ధాన్ని వండివార్చిందని ఆయన విమర్శించారు. మహిళలు, యువకులు, పేదలు, రైతులే తమకు ప్రధానమని చెప్పినా ఆ నాలుగు వర్గాలను బీజేపీ విస్మరించిందని పేర్కొన్నారు. బీజేపీ › 3వ పేజీలో

## రేపు అందోల్‌లో కేసీఆర్ సభ

**బోనస్ ఇవ్వకపోతే సెక్రటేరియట్ ముట్టడి: హరీశ్‌రావు** › 3

